RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 25 | పేజీలు : 4 | బుధవారం 29 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## ప్రపంచంలో నాలుగో అత్యంత బలహీనమైన పాస్‌పోర్ట్‌గా పాకిస్థాన్

- హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో పాకిస్థాన్‌కు 101వ ర్యాంక్
- కేవలం 29 దేశాలకు మాత్రమే వీసా లేకుండా ప్రయాణించే సౌకర్యం
- ఈ జాబితాలో భారత్ 81, చైనా 60వ స్థానంలో ఉన్నాయి
- ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌గా సింగపూర్ అగ్రస్థానం

## ఈ వాహనాల్లో చిన్న మార్పులు అవసరం



ఈ20 పెట్రోల్‌పై కేంద్రం కీలక ప్రకటన

2016కు ముందు కొన్ని వాహనాల్లో స్వల్ప మార్పులు అవసరం కావచ్చన్న గడ్కరీ

బీఎస్-3 వాహనాల్లో రబ్బరు భాగాల మార్పు అవసరం ఉండొచ్చని వెల్లడి

సాధారణ సర్వీసింగ్‌లో వాటిని మార్చుకుంటే సరిపోతుందని వివరణ

ఇంజిన్లలో మార్పులు అవసరం లేదన్న అధ్యయనాలు

ఈ20తో ఇంజిన్ల పనితీరులో పెద్ద మార్పులు లేవని వెల్లడి



## క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్

అద్భుత సుగంధ పరిమళాలు వెదజల్లే మొక్కకు పవన్ నామకరణం

తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన మొక్క

టక్రోటన్ ఉబ్బలమడుగుయెన్సిస్టగా నామకరణం చేసిన పవన్ కల్యాణ్

తిరుపతి జిల్లా ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఆవిష్కరణ

అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా వర్గీకరించిన పరిశోధకులు

తూర్పు కనుమల్లో తాజాగా గుర్తించిన ఒక అరుదైన మొక్క జాతికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. తిరుపతి జిల్లాలోని సుప్రసిద్ధ ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఈ మొక్కను కనుగొన్న నేపథ్యంలో, ఆ ప్రాంత విశిష్టతను ప్రతిబింబించేలా దీనికి 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్' అని పేరు పెట్టారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) పి.వి. చలపతి రావు నేతృత్వంలోని బృందం, ఉబ్బలమడుగు పరిసరాల్లోని కంబకం కొండల్లో చేపట్టిన విస్తృత పరిశోధనలో ఈ మొక్క వెలుగుచూసింది. యూఫోర్బియేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క, తనకు సామీప్యం ఉన్న 'క్రోటన్ అరోమాటికస్' జాతి కంటే భిన్నమైనదని శాస్త్రీయ విశ్లేషణలో నిర్ధారించారు. దీని బాహ్య ఆకృతి, పునరుత్పత్తి లక్షణాలు మరియు సువాసన వెదజల్లే ఆకుల ఆధారంగా దీనిని ఒక కొత్త జాతిగా శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు.

## గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలపై గౌరవం లేదు

జగన్.. సాక్ష్యాలు తారుమారు చేసిన వ్యక్తిని పరామర్శించి ఏం సందేశమిస్తారు?

వ్యవస్థలను నాశనం చేయడాన్ని గొడ్డలి పార్టీ అధినేత లక్ష్యంగా పెట్టుకున్నారు

రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలను తారుమారు చేసి మరొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్నవారిని జగన్ పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారు



**అమరావతి:**

వ్యవస్థల నిర్మాణం చేసేవాళ్లు చట్టాలకు లోబడి నడుచుకుంటారని.. గొడ్డలి పార్టీ నేతలకు వాటిపై గౌరవం లేదని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న నేతలో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై వారితో ఆయన చర్చించారు. జైలులో ఉన్న వైకాపా నేత సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ వెళ్తున్న విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వ్యవస్థలను నాశనం చేయడాన్ని గొడ్డలి పార్టీ అధినేత లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలను తారుమారు చేసి మరొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్నవారిని జగన్ పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు. "గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదు. పుట్టినరోజులకు జంతు బలులతో రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీది. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. 2019-24 మధ్య నిర్వహణ లేక వాటన్నింటినీ నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే వాటిని పునరుద్ధరించడంతో నేరస్థుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నాం. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే హత్యగా చిత్రీకరించి బురదచల్లాలని చూశారు. సీసీటీవీ ఫుటేజ్‌లతో ఆధారాలు బయటపెట్టేసరికి తోక ముడిచారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదు

కేంద్ర పర్యావరణ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండాన్ని రద్దు చేసినప్పటికీ.. ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.

భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని



**హైదరాబాద్**

తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఎవీ)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.



## 'వందేమాతరం'ను అవమానిస్తే ఇకపై శిక్ష..

రాజ్యసభలో బిల్లుకు ఆమోదం

ప్రస్తుతం జాతీయ జెండా, జాతీయ గీతానికి ఉన్న చట్టపరమైన రక్షణ

తాజాగా వందేమతరానికీ దాని విస్తరణ

బిల్లును సమర్థించిన కేంద్రం

రాష్ట్రపతి ఆమోదం తర్వాతే చట్టం

సభలో ప్రతిపక్షాల ఆందోళన, వాకౌట్

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు

నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారు..

వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు



**ఢిల్లీ**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారు.. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు.

బుధవారం 29 జూలై 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## సంక్షేమం అభివృద్ధితో... అలిమినేని మీ ముందు కొచ్చాడు..!!

....డ్రైనేజీ, సీసీ రోడ్లతో ముదిగల్లుకు మరింత అభివృద్ధి.

--కూటమి ప్రభుత్వ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లిన ఎమ్మెల్యే.

--విద్యుత్ ప్రమాదంలో గాయపడిన బాలుడికి అండగా నిలిచి ఆర్థిక సాయం.

--తాగునీటి సమస్యల పరిష్కారానికి హామీ.

-- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, జూలై 29 సీమవార్త సాయంకాలం**

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను ఇంటింటికీ స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి హామీ ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి

- మిగతా 3లో

## కాఖీల కర్తవ్యం కరెక్ట్‌గా ఉండాలి..!!

ఇసుక అక్రమ మట్టి అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించండి.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం... గీత దాటితే బెల్టు తీస్తాం.

పరిగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పరిగి జులై 29 సీమ వార్త సాయంత్రం.**





జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, మంగళవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిశుభ్రత, లాకప్ గదులు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, పోలీసు సిబ్బంది పనితీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలు, శాంతిభద్రతల పరిస్థితులపై ఎస్ఐతో సమీక్ష నిర్వహించారు. రాత్రి గస్తీ, బీట్ పోలీసింగ్, వాహన తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ నేరాలు, మరియు చోరీల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్థులు, బెయిల్‌పై ఉన్న నిందితుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు అవసరమైన చోట బైండోవర్ చర్యలు, ప్రత్యేక పెట్రోలింగ్ చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సీసీ కెమెరాల విస్తరణ ద్వారా నేర నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో పరిగి ఎస్ఐ రవికుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో కరవు పరిస్థితులపై... అప్రమత్తంగా ఉండాలి

**అధికారులకు బిసి సంక్షేమ,చేనేత శాఖ మంత్రి ఆదేశం**

**జిల్లాలో తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**సమీక్షా సమావేశంలో పాల్గొన్న బిసి సంక్షేమ, చేనేత శాఖ మంత్రి ఎస్. సవిత, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, పల్లే సింధూర రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి.**







**పుట్టపర్తి జూలై 29 సీమ వార్త సాయంత్రం.**




ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత శాఖ మంత్రి ఎస్. సవిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు కరవు నివారణ చర్యలు, తాగునీటి సరఫరా, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల సంసిద్ధతపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లే సింధూర రెడ్డి , కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్,ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో కరవు పరిస్థితుల ఎదుర్మానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.సూపర్ ఎల్‌నినో కరవు ప్రభావంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.మంత్రి సవిత అన్ని శాఖల అధికారులు సమగ్ర ప్రణాళికతో కరవు పరిస్థితులను ఎదుర్కోవాలి.జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా గ్రామీణ మంచి నీటి సరఫరా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి. సమస్యాత్మక గ్రామాలను ముందే గుర్తించి, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి. చేతిపంపుల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.కరవు కాలంలో మూగజీవాలకు పశుగ్రాసం, తాగునీటి కొరత లేకుండా చూసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు సైలేజ్, ఎండుగ్రాసాన్ని అందుబాటులో ఉంచాలి. పశుగ్రాస క్షేత్రాల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు క్రమం తప్పకుండా పనులు కల్పించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నిరోధించేలా ఉపాధి పనులను వేగవంతం చేయాలని, సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వ యంతో ప్రతివారం గ్రామస్థాయి పరిస్థితులను సమీక్షించుకోవాలి. కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి ప్రజాఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత లేదా కరవు పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం మరియు గౌరవ మంత్రివర్యుల ఆదేశాల మేరకు సమగ్ర ప్రణాళికను రూపొందించాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై నిరంతరం సమీక్షిస్తున్నాం. ఎండ తీవ్రత, భూగర్భ జలాల మట్టాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించాం. బోర్ల రీబోరింగ్, పైప్‌లైన్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేస్తున్నాం. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు సిద్ధం చేశాం.కరవు ఉపశమన చర్యల్లో భాగంగా రైతులకు ఉపాధి హామీ పనులు, మూగజీవాలకు పశుగ్రాసం కొరత రాకుండా అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నాం. ఈ సమావేశంలో జిల్లా వివిధ శాఖల అధికారులు, డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో... క్రీడా ప్రతిభకై క్రీడలు..!!

.....క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

.....క్రీడాపోటీలనుప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం, జూలై 29 సీమ వార్త సాయంత్రం.**





గ్రామీణ ప్రాంతాల్లోదాగిఉన్న క్రీడాప్రతిభనువెలికితీసి రాష్ట్ర, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో రాణించే విధంగాక్రీడాకారులను తీర్చిది ద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్నక్రీడాఅవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. బుధవారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు జడ్పీ హైస్కూల్ లో అనంతపురం రూరల్ మండలం స్థాయి బాల బాలికలకు అమరావతి ఛాంపియన్షిప్-2026 క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలోపాల్గొన్న జిల్లా కలెక్టర్ తొలుత క్రీడల్లో పాల్గొన్న బాల బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూముఖ్యంగా ప్రభుత్వంగ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్నిపెంపొందించాలన్న ధ్యేయంతో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. అమరావతి ఛాంపియన్షిప్ నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా వ్యాప్తంగా ఎంతోఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. బాల బాలికలు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తద్వారా ప్రతిభకు కొదవ ఉండదని ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న అవకాశాలు, శిక్షణ ప్రోత్సాహంనుఉపయోగించుకోవాలన్నారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే బాల బాలికలు ఆయా క్రీడల్లోమంచిప్రతిభపటవాలు ప్రదర్శించి జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి ఆయా పాఠశా లలకు, జిల్లాకు మంచి పేరు తీసుకొని వచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. క్రీడల్లోనూ రాణించడం ద్వారా విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెరుగు తుందన్నారు. క్రమశిక్షణ తో విద్యాభ్యాసం పూర్తి చేసి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. క్రీడాకారుల తోపాటు క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అనంతపురంమండలంలోని 12 పాఠశాలల నుంచి బాల బాలికలు 500 మంది దాకా రెండు రోజులు పాటు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ప్రోత్సాహంతో ప్రస్తుత జడ్పీ హైస్కూల్ లో ఉన్న ప్లే ఫీల్డ్ మైదానాన్ని అన్ని విధాల తీర్చిదిద్దడం జరిగిందని జిల్లా విద్యాశాఖ ఆర్డిటి మరియుజిల్లాక్రీడాఅభివృద్ధి సంస్థలసంయుక్తసౌజన్యంతో ఈ అనంతపురం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహించ బడుతున్నాయని రెండు రోజులు పాటు రూరల్ క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల స్థాయిలో నిర్వహించబ డుతున్న అండర్ -14 బాలురు మరియు బాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీ ,కోకో, అథ్లెటిక్స్ పోటీల వివరాలను జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి ద్వారా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వాలీబాల్ క్రీడ ను ప్రారం భించి బాల బాలికలను ఎంత ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ పాఠశాలను అన్ని విధాల తీర్చిదిద్దాలని అలాగే వ్యవసాయ పంటల రైతులకు వర్షపు నీటిని అందించే విధంగా జలధార కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పై తెలిపిన అంశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మంజుల, ఎంపీడీవో దివాకర్ , ఆర్ ఐ సందీప్, సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ, హెడ్మాస్టర్ విశ్వనాథ్ , ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి పలువురు గ్రామ పెద్దలు నాయకులు పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీమ వార్త సాయంకాలం
బుధవారం
29 జూలై 2026

## సంక్షేమం అభివృద్ధితో... అలిమినేని మీ ముందు కొచ్చాడు..!!





-మొదటిపేజీ తరువాయి
మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసి గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని వివరించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, అందులో భాగంగానే ముదిగల్లును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోహిత్ అనే బాలుడిని ఎమ్మెల్యే పరామర్శించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలుడి తండ్రి మారుతికి వైద్య ఖర్చులకోసం రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గొల్ల లక్ష్మీదేవి, మాజీ చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బీకే గోవిందప్ప, తలారి సోము, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాదినేని మురళి, ఊటంకి రామాంజనేయులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'వందేమాతరం'ను అవమానిస్తే ఇకపై శిక్ష..

జాతీయ గేయం 'వందేమాతరం'ను ఉద్దేశపూర్వకంగా అవమానించడాన్ని శిక్షార్హ నేరంగా ప్రకటించే 'జాతీయ గౌరవానికి అవమాన నిరోధక (సవరణ) బిల్లు-2026'కు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జాతీయ జెండా, జాతీయ గీతానికి ఉన్న చట్టపరమైన రక్షణను ఇకపై వందేమాతరానికీ వర్తింపజేయనున్నారు. బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం ఎగువ సభ దీన్ని ఆమోదించింది. బిల్లుపై చర్చ సందర్భంగా సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు రావాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆప్, కాంగ్రెస్, సీపీఎం సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అనంతరం ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఇరు పక్షాల సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించిన తర్వాత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా నిత్యానంద్ రాయ్ మాట్లాడుతూ, 1971లో జాతీయ చిహ్నాల పరిరక్షణ కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే రక్షణను వందేమాతరానికీ విస్తరిస్తున్నామని చెప్పారు. బంకించంద్ర చటర్జీ 1875లో ఈ గీతాన్ని రచించారని, 1896 కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు చివరి క్షణాల్లో కూడా 'వందేమాతరం' నినాదం చేశారని గుర్తుచేశారు.

## జెర్సీ ఆవు మృతి.. జీవనం కోల్పోయామంటూ రైతు గంగోలు.



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో గల రైతు శ్రీనివాసులు కుటుంబ జీవనం కోసం పోషించుకుంటున్న జెర్సీ పాడి ఆవు బుధవారం అకస్మాత్తుగా మృతి చెందడంతో రైతు శ్రీనివాసులు కుటుంబం కన్నీరు మునిరయ్యారు కుటుంబ జీవనం కోసం అప్పుచేసి ఆవును కొన్నామని ప్రతిరోజు ఆవు ద్వారా వచ్చే పది లీటర్ల ఆదాయంతో కుటుంబం నెట్టుకొస్తున్నామని ఈ తరుణంలో అకస్మాత్తుగా ఆ పాడి ఆవు మృతి చెందిందని దీంతో తీవ్రంగా నష్టపోయామని సమంత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పార్టీ నాయకులు ఈ సంఘటనపై స్పందించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత రైతు శ్రీనివాసులు వేడుకుంటున్నాడు.

## సాయిబాబా ఆలయాల్లో.. గురు పౌర్ణమి వేడుకలు.

**పండుగ వాతావరణం లో ప్రజలు బాబాను దర్శించుకున్న వైనం.**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** గురు పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని రెండు షిరిడి సాయి ఆలయాల్లో అంగరంగ వైభవంగా ఆలయ నిర్వహకులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిదిగడ్డ పల్లి వద్దగల షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని జరిగిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో గురు పౌర్ణమి శుభాకాంక్షలు మరియు షిరిడి సాయిబాబా ఊహ చిత్రపటాలను పూలతో సుందరంగా అలంకరించడంతో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆలయంలోని మూలవిరాట్ శిరిడి సాయిబాబాను ప్రజలు క్యూ లైన్ లలో వెళ్లి బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం పెద్ద ఎత్తున ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని అనేకమంది ప్రముఖులు వాలంటీర్లుగా ఏర్పడి భక్తులకు సౌకర్యాలు చేశారు. అలాగే పట్టణంలోని వినాయక నగర్ లోని షిరిడి సాయి ఆలయంలో సైతం గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పార్వతి బాయ్.

**నియమించినట్లు ప్రకటించిన....బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల తో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా పార్వతి బాయి ని నియమించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ పార్టీ బలోపేతానికి కూడా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి శంకర, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్, యు మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్, కిసాన్ మొత్తం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయినాథ్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు,జిల్లా ఎస్సీ మూర్చ కార్యదర్శి నగేష్,, కొత్తిమీర వెంకటేష్, కాటేపల్లి నరేష్, లక్ష్మీ దేవమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఎన్.పి. కుంట మండలంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం




**నంబులపూలకుంట:జూలై 29 (సీమవార్త) :** ఎన్.పి. కుంట మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ వడ్డెర సంఘం నాయకులు, సభ్యులు బుధవారం మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వడ్డెర కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఒకేచోట చేరి సంఘ ఐక్యతను చాటారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ సహకారం, సూచనల మేరకు ఎన్.పి. కుంట మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్, కదిరి నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షుడు డబా గంగయ్య మార్గదర్శకత్వంలో, ఎన్.పి. కుంట మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు బత్తల అక్కులప్ప ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న సమాజ సేవ, త్యాగస్ఫూర్తి, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. భావితరాలకు ఆయన ఆశయాలను తెలియజేయడం కోసం మండల కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అవసరమని అన్నారు. వడ్డెర సమాజ అభివృద్ధి, విద్యా ప్రగతి, సామాజిక ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేసి, విగ్రహావిష్కరణకు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మార్వో సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల సీనియర్ నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు తమ్మిశెట్టి వెంకటనారాయణ, చింత శీన, శంకర్, ఈశ్వరయ్య, ఆంజనేయులు, రమణ, శ్రీరాములు, భాస్కర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మండలంలో....కొత్త బోర్లు బ్యాన్.

**భూగర్భ జలాల పరిరక్షణ దృశ్యా.... తాసిల్దార్ మధు నాయక్ హెచ్చరిక.**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు మరియు భూగర్భ జలాల పరిరక్షణ దృష్ట్యా, గోరంట్ల మండల పరిధిలో ఎవరూ కొత్త బోరు బావులు వేయరాదని తాసిల్దార్ మధు నాయక్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా అనుమతి లేకుండా బోరు బావులు వేస్తే, సంబంధిత వ్యక్తులతో పాటు బోరు డ్రిల్లింగ్ వాహన యజమానులపై కూడా వాల్టా చట్టం మరియు అమలులో ఉన్న ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును.అలాగే, గ్రామ పంచాయతీలు మరియు సంబంధిత అధికారులు భూగర్భ జల శాఖ సూచనలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మాత్రమే తదుపరి చర్యలు చేపట్టవలసి ఉంటుంది. మండల ప్రజలు, బోరు డ్రిల్లింగ్ వాహన యజమానులు మరియు సంబంధిత వారందరూ ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించి సహకరించవలసిందిగా కోరారు.

## ప్రైవేటు బస్సు కు ప్రమాదం...తప్పిన పెను ముప్పు.

**డ్రైనేజీలోకి ఒరిగిన....మంగళకర స్కూల్ బస్సు**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** ఒక ప్రైవేటు బస్సు అదుపుతప్పి హైవే లోని సైడ్ డ్రైనేజీ లోకి దూసుకెళ్లి ఒక పక్కకు ఒరిగిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సమయంలో ప్రవేటు బస్సులు ముగ్గురు పిల్లలు డ్రైవరు ఉన్నారు. ఇలాంటి ప్రాణహాని జరగలేదు. వివరాల్లోకెళ్తే పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి వద్ద గల మంగళకర స్కూల్ బస్సు గోరంట్ల మండలంలోని పలు గ్రామాలనుంచి విద్యార్థులను వారి స్కూలుకు తరలిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ముగ్గురు విద్యార్థులతో బయలుదేరిన ప్రైవేటు బస్సు ఖాజాపురం గ్రామ సమీపంలో హైవే లోని డ్రైనేజీలోకి ఒకసారిగా బస్సు దూసుకెల్లడంతో ఆ బస్సు ఒక్కసారిగా ఒక వైపుకు ఒరిగిపోయింది. అయితే ఏ ఒక్కరికి ఎలాంటి గాయాలు కాకుండా బయట పడగలిగారు. అయితే డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రవేటు స్కూల్ బస్సులు ఆ సమయంలో ఎక్కువమంది పిల్ల లేకపోవడంతో అందరూ ఊపిరిపించుకున్నారు. పిల్లలు అధికంగా ఉన్న సమయంలో ఈ పరమాదం జరిగి ఉంటే ప్రమాదం ఊహించలేనిదని పలువు రవిప్రయపడుతున్నారు. అయితే ఇందులో డ్రైవర్ నిర్లక్ష్యమా లేక బస్సు కండిషన్ లేక ఇలా అదుపు తప్పిందే అనే విషయాలు సంబంధిత అధికారుల విచారణలో తేరాల్సి ఉంది.

## సమాజ సేవకురాలకి... అరుదైన పదవి బాధ్యతలు.

**జిల్లా గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అధ్యక్షురాలుగా అనూష ఎంపిక.**




**కళ్యాణదుర్గం జులై 29 సీమ వార్త సాయంత్రం.** గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఁ యాంటీ కరప్షన్ ఁ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ లో అనంతపురం జిల్లా మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్గా బాధ్యతలు అప్పగించిన సంస్థ జాతీయ అధ్యక్షులు, చక్రవర్తి కి, రాష్ట్ర నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ, మహిళల హక్కుల పరిరక్షణ, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తాను. సమాజంలోని ప్రతి బాధితుడికి అండగా నిలిచి, న్యాయం కోసం నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.ఈ సందర్భంగా అభినందించిన ధన్యవాదాలు తెలిపారు.

# మెగా డీఎస్సీపై జగన్ కుట్రలు

**పెనుగొండ మండలంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో మంత్రి**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**పెనుకొండ జులై 29 సీమ వార్త సాయంత్రం.** మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ ఎన్నో కుట్రలు పన్నారని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ఉండేలా మొదటి కోర్టులో కేసులు వేశారని, ఇప్పుడు అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. మెగా డీఎస్సీ గురించి జగన్ కు మాట్లాడే నైతిక హక్కు జగన్ లేదన్నారు. ఆరోపణలు చేయడం కాదని చేతనైతే తప్పులు జరిగినట్లు నిరూపించాలని, విషం కక్కడం మానుకోవాలని హితవు పలికారు. జగన్ మాదిరిగా హామీలిచ్చి ముఖం చాటడం తమకు చేతకాదని, త్వరలో మరో డీఎస్సీ కూడా నిర్వహిస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి పల్లిలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం వ్యక్తమవుతోందన్నారు. వెళ్లిన ప్రతి చోటా కూటమి నాయకులకు, కార్యకర్తలకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తమపై పూలవర్షం కురిపిస్తూ, ఘన స్వాగతం పలుకుతున్నారని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.



**ఆది నుంచి జగన్ కుట్రలే...**

16 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ పోస్టులు అందజేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి సవిత తెలిపారు. ఆది నుంచి జగన్ కు మెగా డీఎస్సీ నిర్వహించడం ఇష్టం లేదన్నారు. తొలుత కోర్టుల్లో కేసులు వేసి, డీఎస్సీని అడ్డుకోడానికి కుట్రలు పన్నారన్నారు. ఆ కుట్రలను అధిగమిస్తూ.. కోర్టు నుంచి అనుమతులు తీసుకుని మంత్రి నారాలోకేశ్ పకడ్బందీగా మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా 16 వేల మందికి ఉపాధ్యాయ పోస్టులు అందించారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడం లేని జగన్ మరోసారి డీఎస్సీపై కుట్రలు పన్నారన్నారు. తప్పులు జరిగాయంటూ రుజువుల్లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్ కు చేతనైతే... రుజువులు చూపించాలని సవాల్ విసిరారు. డీఎస్సీపై జగన్ కు మాట్లాడే నైతిక హక్కులేదని, త్వరలో మరో డీఎస్సీని నిర్వహించనున్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు.



**జగన్ వి మోసకారి హామీలు**

2019 ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో జగన్ విఫలమయ్యారని మంత్రి సవిత విమర్శించారు. ఏటా జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ, అమరావతి, పోలవరం నిర్మాణం, సంపూర్ణ మద్యపాన నిషేధం...ఇలా ఎన్నో హామీలిచ్చి ప్రజలను, యువతను, అన్ని వర్గాల వారిని జగన్ మోసగించారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పారదర్శక పాలన అందిస్తూ వస్తున్నారన్నారు. గతంలో ఎన్నో డీఎస్సీలను అక్రమాలకు అవకాశం లేకుండా సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించారన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని డీఎస్సీలు నిర్వహిస్తారమని మంత్రి సవిత తెలిపారు.

సీమ వార్త సాయంకాలం
బుధవారం
29 జూలై 2026

# ఈ హిందీ టీచర్ మాకొద్దు

**కస్తూర్బా పాఠశాలలో హిందీ టీచర్ రూపరాణి పై పాఠశాల కమిటీ చైర్మన్ ఆగ్రహం.....**

**జిల్లాస్థాయి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి..........**




**నంబులపూలకుంట:జూలై 29 (సీమవార్త సాయంకాలం):** నంబులపూలకుంట మండలంలోని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ రిహానా పై హిందీ టీచర్ రూప రాణి వాగ్వాదం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై పాఠశాల కమిటీ చైర్మన్ జానకి ఇద్దరి మధ్య వివాదం జరిగిన అనంతరం ఈ వివాదంలో హిందీ టీచర్ రూప రాణి ప్రిన్సిపల్ రిహానా పై అసభ్యకర పదజాలాలతో బాలికల ముందు మాట్లాడటం ఎంతవరకు సంబంధితమని కమిటీ చైర్మన్ జానకి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా హిందీ టీచర్ విధులుకు డుమ్మా కొడుతూ ఆలసత్వం చేస్తూ పాఠశాలలో తానే పెత్తనం చెలాయించింది. అప్పట్లో కూడా ఈ విషయాలు బయటకి వచ్చినా కూడా హిందీ టీచర్ రూప రాణి పై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని తల్లిదండ్రులలో చర్చ సాగింది. పలుమార్లు నంబులపూల కుంట కస్తూర్బా పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరుగుతున్న అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడంలో ఉపాధ్యాయినిలు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అలాగే హిందీ టీచర్ విధి నిర్వహణలో సమయపాలన పాటించకుండా విద్యా బోధనలు విద్యార్థులకు కుట్టు పడడం తప్పలేదు.

హిందీ టీచర్ గతంలో కూడా పలుమార్లు సిబ్బందితో గొడవలకు దిగారని, దుర్భాషలాడటం, విద్యార్థులను ఇష్టానుసారంగా తిట్టడం వంటి అంశాలపై ఇప్పటికే రెండు నుంచి మూడు సార్లు చెప్పినప్పటికీ కూడా ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదని ఆరోపించారు.అలాగే, పాఠశాలకు సమయపాలన లేకుండా రావడం, విద్యార్థులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం, పలు రకాల సేవలు చేయించుకోవడం జరుగుతోందని, విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన సమయంలోనే వారి సమక్షంలో అనుచితంగా మాట్లాడటం వల్ల విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.పాఠశాలలోని సిబ్బంది అందరూ తన మాట వినేలా ఉండాలని, ప్రిన్సిపాల్ పదవిని లక్ష్యంగా పెట్టుకుని వ్యవహరిస్తున్నట్లు కమిటీ చైర్మన్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్న పాఠశాల వాతావరణాన్ని గొడవలకు దారితీస్తున్నారని కూడా విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆ హిందీ టీచర్‌ను పాఠశాలలో కొనసాగించవద్దని పాఠశాల కమిటీ అభిప్రాయపడిందని, ఈ వ్యవహారంపై జిల్లాస్థాయి అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ చైర్మన్ పేర్కొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం





**యాడికి జులై 29 సీమ వార్త సాయకాలం** యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టింబర్ డిపో యజమాని జూటూరు బషీర్ గారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జూటూర్ బషీర్ గారి మనవడు అయాన్ షహజద్ పుట్టినరోజు శుభ సందర్భంగా పెద్దల ఆశీస్సులు పొందాలని, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆయన కోరుకుంటూ ఆశ్రమంలో వృద్ధులకు, నిరాశ్రయులకు మంచి విందు ఏర్పాటు చేయించి అన్నదానం చేశారు. అంతేకాకుండా ఆయన చేసే వ్యాపారానికి సంబంధించి అగాపే ఆశ్రమానికి 2 ట్రాక్టర్ల కట్టెలు సరఫరా చేశారు. గతంలో కూడా ఎన్నో మార్లు కట్టెలు ఇవ్వడం జరిగింది. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా మనవడు పుట్టినరోజు నిమిత్తమై శుభాకాంక్షలు తెలియజేసి, అన్నదానం చేసినందుకు, రెండు చేతులెత్తి దీవించారు. అలాగే వంటకు కావలసిన కట్టెలు ఇచ్చినందుకు ఆయనకు ఆయన కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## గోరంట్ల మేజర్ పంచాయతీ కార్మిక సంఘం ఏర్పాటు.

**అధ్యక్షులుగా నారాయణరెడ్డి ఎన్నిక.**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల గ్రామపంచాయతీ కార్మికులు నీటి సరఫరా సిబ్బంది పారిశుధ్య కార్మికులు వీధి విద్యుత్ దీపముల సిబ్బంది వసూలు సిబ్బంది డ్రైవర్లు అందరూ కలిసి యూనియన్ నాయకుడిగా కే నారాయణ రెడ్డిని ఎన్నుకోవడం జరిగినది జనరల్ సెక్రటరీగా సుబ్బమ్మను ట్రెజరర్ గా ఈ చిన్నప్పయ్య ను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో శివ,మేస్త్రి గణేష్ సింగ్ రవి బ్రహ్మ శ్రీరాములు సాయి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా స్టూడెంట్స్ కు... సబితమ్మ సొంత డైరీలు.

**మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేత.**



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** మండలపల్లి పంచాయతీ ఖాజపురం వద్ద గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ స్కూల్ నందు ఎస్ఆర్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో డైరీలను గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి,5మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్,స్టోర్ డీలర్స్ అధ్యక్షులు కన్నారెడ్డి, మండలపల్లి పంచాయతీ అధ్యక్షులు కొండారెడ్డి, స్టోర్ డీలర్స్,క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు,పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయినాధుని ఊరేగింపు



**అమరాపురం జులై 29 సీమ వార్త సాయంత్రం** మండల కేంద్రంలో పౌర్ణమి వేడుక సందర్భంగా శ్రీ సాయి బాబా దేవాలయం నుండి పట్టణంలో ప్రధాన వీధుల గుండా శ్రీ సాయిబాబా చిత్రపటాన్ని ప్రత్యేక రథం ద్వారా ఊరేగింపును సాయిబాబా దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయంలో స్వామివారికి అభిషేకం అర్చనలతోపాటు విశేష పూజలను నిర్వహించారు. ప్రతిఏటా లాగే శ్రీ సత్యనారాయణ స్వామి కథ సారాంశాన్ని నిర్వహించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా నవగ్రహ హెూమాధి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాధుని భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి తాడిపత్రిలో ఘన స్వాగతం

**రైల్వే స్టేషన్ లో జిల్లా, మండల నాయకుల సత్కారం**



**తాడిపత్రి, జులై 29 సీమ వార్త సాయంత్రం:** బుధవారం అనంతపురం నగరంలో జరిగే బీజేపీ బియల్ఏ -2 సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు కి తాడిపత్రి రైల్వే స్టేషన్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ మైదుకూరు ఆంజనేయులు, జిల్లా మీడియా ప్యానలిస్ట్ చవ్వ రంగనాథ్ రెడ్డి , మాజీ గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ , ఇండస్ట్రీయల్ సెల్ జిల్లా కన్వీనర్ పరిశే నారాయణ స్వామి, మైనార్టీ మోర్చా అనంతపూర్ జిల్లా కార్యదర్శి జమాల్ వలి, తాడిపత్రి మండల రూరల్ అధ్యక్షులు శేషానంద రెడ్డి , రంగా మరియు లక్ష్మి, రమేష్ నాయుడు పూలమాలలతో సత్కరించారు. అనంతరం అందరు కలిసి అనంతపురంలో జరిగే బియల్ఏ -2 సమావేశానికి బయలుదేరారు.

## చెప్పినవన్నీ చేసాం... అందుకే ఇంటింటికి వచ్చాము.

**మండలపల్లి పంచాయతీలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాలు.**

**మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ.**





**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమం 3వ రోజును నేడు మండలపల్లి పంచాయతీ మండలపల్లి గ్రామంలో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గుత్తా బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ,ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం--2, ఎన్టీఆర్ భరోసా,సూపర్ సిక్స్,మరియు నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రజల సమస్యలు, తెలుసుకుని మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సుబ్బారెడ్డి, 5మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్,జయరామిరెడ్డి,స్టోర్ డీలర్స్ అధ్యక్షులు కన్నారెడ్డి, మండలపల్లి పంచాయతీ అధ్యక్షులు కొండారెడ్డి, స్టోర్ డీలర్స్,క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు,పాల్గొన్నారు.

## మడకశిరలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**శిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర జూలై 29 సీమ వార్త సాయంత్రం** పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా దేవాలయంలో బుధవారం నిర్వహించిన గురుపౌర్ణమి మహోత్సవాల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. గురువులు సమాజానికి జ్ఞానాన్ని అందించి, ధర్మమార్గంలో నడిపించే మార్గదర్శకులని తిప్పేస్వామి పేర్కొన్నారు. గురుపౌర్ణమి పర్వదినం ప్రతి హెచ్ యూ ఒక్కరికీ ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సద్బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తిప్పేస్వామిని శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. విశ్రాంత డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, భక్తులు సూర్యనారాయణ, పుల్లయ్య చౌదరి, పుట్టకమప్ప, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్చుకొని స్వామివారికి కృపార్తులయ్యారు.

## శ్రీనివాసపురం వాసులతో కమిషనర్ ముఖాముఖి

**ప్రజా సమస్యలపై కమిషనర్ ప్రత్యేక దృష్టి**

**తాగునీరు, శానిటేషన్, వీధి దీపాలు పరిశీలన**

**సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు**



**తాడిపత్రి, జులై 29 సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి పట్టణం లోని శ్రీనివాసపురం వార్డులో బుధవారం ఉదయం మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబి శివరామకృష్ణ , డీఈ రామ్ ప్రసాద్, ముగ్గురు ఏఈలు నాగేంద్ర,తేజ, ఏకనాథ్ , శానిటరీ ఇన్‌స్పెక్టర్ దినేష్ ఇన్‌చార్జ్ మరియు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శివరామకృష్ణ శ్రీనివాసపురం వాసులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని తాగునీటి సరఫరా, శానిటేషన్, చెత్త సేకరణ, యూజీడీ వ్యవస్థ మరియు వీధి దీపాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. సమస్యల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

## సచివాలయ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన... టాస్క్ ఫోర్స్ టీం.



**గోరంట్ల జులై 29 సీమ వార్త సాయంత్రం.** జిల్లా టాస్క్ ఫోర్స్ టీం గోరంట్ల లోని 4వ సచివాలయం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది అందులో భాగంగా గర్భవతు లను, బాలింత లను ఎంసీపీ కార్డ్స్, ఏఎన్ఎం , ఎం.ఎల్.హెచ్.పి రికార్డు లను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోస్ లోని మెంబెర్స్ అయినా వీరమ్మ మేడం, వన్నప్ప సార్, నాగరాజు, గోపి, మరియు స్థానిక డాక్టర్ శృతి, ఎం పి హెచ్ ఈ ఓ వెంకటేశ్వర రావ్, సూపర్ వాయిసరు అబ్దుల్ రసూల్ సార్, మహిళ సూపర్ వాయిసర్ కృష్ణ కళ, శ్రీజ, రిహానా, మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881